# డిజిటల్ హక్కులు

amazon future engineer

**మీకు తెలుసా?**

హక్కులు అనేవి చట్టం ప్రకారం అందరికీ ఉన్న రక్షణలు మరియు స్వేచ్ఛలు, ఇవి ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించగలరని మరియు సామాజిక జీవితంలో పాల్గొనగలరని నిర్ధారిస్తాయి. భారత రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక హక్కులలో సమానత్వ హక్కు, దోపిడీ నుండి స్వేచ్ఛ, జీవించే హక్కు మరియు మరిన్ని ఉన్నాయి! అదేవిధంగా, వివిధ చట్టాలు డిజిటల్ పౌరులుగా అంటే ఇంటర్నెట్ పౌరులుగా మన హక్కులను కూడా నిర్ధారిస్తాయి. డిజిటల్ హక్కులు ఇటీవలి భావన, మరియు అవి ఇంటర్నెట్ మరియు టెక్నాలజీని ఉపయోగిస్తున్నప్పుడు మనందరికీ అవసరమైన స్వేచ్ఛలు మరియు రక్షణలను సూచిస్తాయి.

**ప్రైవసీ హక్కు:** ప్రతి ఒక్కరికీ వారి వ్యక్తిగత సమాచారాన్ని ఇతర వ్యక్తులు, కంపెనీలు లేదా ప్రభుత్వం నుండి ప్రైవేట్‌గా ఉంచే హక్కు ఉంది.

**స్వేచ్ఛగా మాట్లాడే హక్కు:** ప్రతి ఒక్కరికీ భయం లేదా జోక్యం లేకుండా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉంది.

**సమాన ప్రాప్తి హక్కు:** వారు ఏ లింగం, మతం, తరగతి, స్థానం, కులం లేదా జాతికి చెందినవారైనా, టెక్నాలజీ మరియు ఇంటర్నెట్‌ను యాక్సెస్ చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఇవి మన డిజిటల్ హక్కులలో కొన్ని! మన డేటా పై కూడా మనకు హక్కులు ఉన్నాయి...



**వ్యక్తిగత డేటా రక్షణ హక్కులు:** అన్ని వ్యక్తులకు వారి గురించిన సమాచారాన్ని ఇతరులు - ముఖ్యంగా కంపెనీలు మరియు ప్రభుత్వాలు ఎలా ఉపయోగిస్తారనే దానిపై హక్కులు ఉన్నాయి. ఇందులో మన గురించి వారి వద్ద ఉన్న సమాచారాన్ని యాక్సెస్ చేసే హక్కు, అది ఎలా ప్రాసెస్ అవుతుంది మరియు ఎందుకు సేకరిస్తారు మరియు మన డేటాను డిలీట్ చేయమని వారిని రిక్వెస్ట్ చేసే హక్కు కూడా ఉంది, అంటే మరచిపోయే హక్కు!

# తేడాను గుర్తించండి

amazon future engineer

మీరు ఈ రెండు చిత్రాల మధ్య తేడాలను గుర్తించగలరా? తప్పిపోయిన అంశాలు ఏ డిజిటల్ హక్కులను హైలైట్ చేస్తాయి?






# నియమాలను రూపొందించండి

మీరు ప్రభుత్వం నియంత్రణలో ఉన్నారని ఊహించుకోండి, మీరు ఏ నియమాలను సృష్టిస్తారు? క్రింద లిస్ట్ చేసిన ప్రతి యాక్షన్ కు పరిమిషన్ ఉందో లేదో మీరు నిర్ణయించుకోవాలి. క్రింద ఉన్న దానిలాగా మీ నోట్‌బుక్‌లో నిలువు వరుసలను సృష్టించండి మరియు మీరు వాటిని ఎక్కడ ఉంచాలనుకుంటున్నారో అక్కడ పూరించండి!

| | అనుమతించబడింది | అనుమతించబడలేదు |
|---|---|---|
| పాఠశాలలు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అనుచితమైన వెబ్‌సైట్‌లను నిషేధించాలనుకుంటున్నాయి | | |
| మరొక సమాజంపై ద్వేషపూరిత వ్యాఖ్యలతో ఆన్‌లైన్ ప్రసంగాన్ని పంచుకోవడం | | |
| తల్లిదండ్రులు తమ పిల్లల ప్రత్యక్ష స్థానాన్ని 24x7 ట్రాక్ చేయాలనుకుంటున్నారు | | |
| ఒక వీడియో-షేరింగ్ యాప్ ప్రజల ఇంటర్నెట్ హిస్టరీ ను, తద్వారా వారు వారి ఆసక్తుల ప్రకారం వీడియోలను సూచించగలుగుటకు రికార్డ్ చేయాలనుకుంటోంది. | | |

మీరు ఎంచుకున్న నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు? మీ నిర్ణయాలు మీరు నేర్చుకున్న ఏవైనా హక్కులతో విభేదిస్తాయా?

**మీకు తెలుసా?**

మన హక్కులను తీసివేయలేము, కానీ అవి కొన్నిసార్లు ఇతరుల హక్కులను బెదిరించినప్పుడు లేదా మనకు ఉన్న ఇతర హక్కులతో విభేదించినప్పుడు అవి పరిమితులతో వస్తాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి యొక్క వాక్ స్వాతంత్ర్య హక్కు మరొకరి జీవన హక్కుకు ముప్పు కలిగించవచ్చు. అదేవిధంగా, భద్రతా కారణాల దృష్ట్యా ప్రైవసీ హక్కులు కాంప్రమైజ్ అవ్వవచ్చు. పౌరులుగా, మనం మన హక్కులను బాగా అర్థం చేసుకున్నామని మరియు మన హక్కులతో పాటు మిగతా అందరి హక్కులను రక్షించే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్ధారించుకోవాలి.

# మన బాధ్యతలు

amazon future engineer




డిజిటల్ పౌరురాలిగా మేరీ తన బాధ్యతలను అర్థం చేసుకోవడానికి మీరు సహాయం చేయగలరా?

ప్రతి ఒక్కరి హక్కులు ఆన్‌లైన్‌లో రక్షించబడుతున్నాయని, తద్వారా ఇంటర్నెట్ అందరికీ సురక్షితంగా మరియు సరదాగా ఉండేలా ఆమె ఎలా నిర్ధారించుకోగలదు?

ఆమెకు సహాయం చేయడానికి ఈ డిజిటల్ బాధ్యతలను విడదీయండి!

- ఇతరుల ప్రైవసీను గౌరవించండి
- మోసం మరియు వేధింపులను రిపోర్ట్ చేయండి
- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు
- ద్వేషపూరిత లేదా హింసాత్మక మెసేజ్లను వ్యాప్తి చేయవద్దు
- ఇతర వ్యక్తుల వలె నటించవద్దు
- మీ పోస్ట్‌లు ఇతరులపై చూపే ప్రభావాన్ని అర్థం చేసుకోండి
- భిన్న అభిప్రాయాలను గౌరవించండి
- సమాన యాక్సెస్ పొందడం వాస్తవంగా సాధ్యమయ్యేలా పోరాడండం.




మీరు అవన్నీ అర్థం చేసుకున్నారా? ఇంటర్నెట్‌ను స్వేచ్ఛాయుతమైన మరియు అద్భుతమైన ప్రదేశంగా మార్చండి!

# ఆన్సర్ కీ

amazon future engineer

## తేడాను గుర్తించండి







| ప్రైవసీ హక్కు | మన సమాచారం/ డేటాను యాక్సెస్ చేసుకునే హక్కు | స్వేచ్ఛగా మాట్లాడే హక్కు | మరచిపో యే హక్కు | సమానంగా యాక్సెస్ చేసుకునే హక్కు |
|---|---|---|---|---|

## మన బాధ్యతలు

ఇతరుల ప్రైవసీను గౌరవించండి
మోసం మరియు వేధింపులను రిపోర్ట్ చేయండి
తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు
ద్వేషపూరిత లేదా హింసాత్మక మెసేజ్లను వ్యాప్తి చేయవద్దు
ఇతర వ్యక్తుల వలె నటించవద్దు
మీ పోస్ట్లు ఇతరులపై చూపే ప్రభావాన్ని అర్థం చేసుకోండి
భిన్న అభిప్రాయాలను గౌరవించండి
సమానంగా యాక్సెస్‌ను వాస్తవంగా మార్చడానికి పోరాడండి